TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను.
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 161   సోమవారం 03-02-2025   పేజీలు :06   వేల : 05/-

## బీజేపీ అభ్యర్థుల తరపున పలువురు తెలుగు నేతలు ప్రచారం

**ఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది. బీజేపీ అభ్యర్థుల తరపున పలువురు తెలుగు నేతలు ప్రచారం చేస్తున్నారు. తెలుగువాళ్లు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో వాళ్లు ప్రచారం చేశారు. తూర్పు ఢిల్లీ , షాంద్రా ప్రాంతాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేశారు. బండి సమక్షంలో బీజేపీలో చేరారు 30 మంది ఆప్ కార్యకర్తలు. మూడు రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరపున బండి సంజయ్ ప్రచారం చేశారు.ఢిల్లీలో దాదాపు 8 లక్షల మంది తెలుగు ఓటర్లు ఉన్నారు. మూడు పార్టీల మధ్య టఫ్ ఫైట్ ఉంది. చాలా నియోజకవర్గాల్లో ఆప్ , బీజేపీ మధ్య హోరాహోరి పోటీ జరుగుతోంది. దీంతో ప్రతి ఓటు చాలా కీలకంగా మారింది. అందుకే అన్ని పార్టీలు ఏ అవకాశాన్ని చేజార్చుకోవడం లేదు. బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయాలని ఎన్డీఏ మిత్రపక్షాలను ప్రధాని మోదీ స్వయంగా ఆహ్వానించారు. మోదీ ఆహ్వానంపై ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు. షాద్రా నియోజకవర్గంలో తెలుగు ఓటర్లతో మాట్లాడారు.ఢిల్లీ నగరంలోని అన్నిప్రాంతాల్లో ఎన్డీఏ మిత్రపక్షాల నేతలు ప్రచారం చేస్తున్నారు. శ్రీనగర్, ఓంకార్ నగర్ ప్రాంతాల్లో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రచారం చేశారు. షాద్రాలో సాయంత్రం గం. 7.00కు ఏపీ సీఎం చంద్రబాబు ప్రచారం చేస్తారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ కూడా పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. రాజోరి గార్డెన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లతో ముచ్చటించారు ఎంపీ డీకే అరుణ.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు న్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థి అజయ్ మహావర్ ను గెలిపించాలని, డిల్లీలో బీజేపీ సర్కార్ ఏర్పాటు చేసి నరేంద్ర మోడీ గారికి మరింత బలం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ ప్రభుత్వం గురించి నేను కొత్తగా మీకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు ఈటల . ముఖ్యమంత్రిగా పనిచేసిన కేజ్రీవాల్ 16 నెలలు జైల్లో ఉన్నారని అన్నారు. డిల్లీలో 25 ఏళ్ళ తరువాత బీజేపీ గెలవబోతుందని జోస్యం చెప్పారు. మధ్యతరగతి ప్రజల కోసం ప్రధాని మోదీ బడ్జెట్‌లో వరాలు ప్రకటించారని ప్రశంసించారు. ఈ బడ్జెట్ చాలా గొప్పగా ఉందని , ఢిల్లీలో మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.సోమవారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీన పోలింగ్



జరుగుతుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై దేశప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన 70 స్థానాల్లో కౌంటింగ్ జరుగుతుంది. గెలుపుపై అటు ఆప్ ,ఇటు బీజేపీ నేతలు చాలా దీమాగా ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే లేఖ రాసిన సొంత పార్టీ ఎమ్మెల్యే



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 02 :** తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ రగడ కొనసాగుతూనే ఉంది. ఈ సమావేశంపై ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. ఎమ్మెల్యేల సమావేశం వాస్తవమే అని అనిరుధ్ క్లారిటీ ఇస్తే.. అందులో తాను పాల్గొన లేదని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెప్తున్నారు. తాను పాల్గొనకున్నా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అయినా ఎమ్మెల్యేలు భేటీ అయితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు.అధికార పార్టీ ఎమ్మెల్యేల భేటీ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతుంది. ఆ భేటీలో ఎవరెవరు పాల్గొన్నారు..? ఎందుకు బేటీ అయ్యారనే విషయాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే కూపీ లాగుతుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖాస్త్రం సంధించారు. తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి భేటీలో పాల్గొన లేదని ముఖ్యమంత్రికి లేఖ రాసిన నాయిని రాజేందర్ రెడ్డి వివరణ ఇచ్చుకున్నారు. ప్రభుత్వంపై బురదజల్లే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. వారిపై పరువు నష్టం దావా వేస్తానని చట్టపరంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నివాసంలో భేటీ అయి కేబినెట్‌లోని ఒక మంత్రి వ్యవహారశైలి పైన చర్చించినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఆ మంత్రి పైన పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లుగా ప్రచారం జరిగింది. అయితే ఆ ఎమ్మెల్యేల రహస్య భేటీ కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది.. రకరకాల ప్రచారం జరిగింది. అందులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే అధిష్టానం దూతలు ఆయనతో ఫోన్‌లో సంప్రదించినట్లుగా సమాచారం.. తాను ఎక్కడికి వెళ్లలేదని, ఆ భేటీ గురించి తనకు తెలియదని స్పష్టం చేసిన నాయిని, ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేయడానికి సిద్ధమయ్యారు.

## 4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 02 :** తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో కదులుతోంది. కీలకమైన బీసీ రిజర్వేషన్లను తేల్చే అంశాన్ని చివరి అంఖానికి చేరింది. ఫిబ్రవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. కులగణన నివేదికపై చర్చించనుంది కేబినెట్. అదేరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది.సభలో కులగణన నివేదికపై స్వల్పకాలిక చర్చ నిర్వహిస్తారు. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి కులగణణ నివేదిక అందింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒక నిర్ణయం తీసుకునితెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో కదులుతోంది. కీలకమైన బీసీ రిజర్వేషన్లను తేల్చే అంశాన్ని చివరి అంఖానికి చేరింది. ఫిబ్రవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. కులగణన నివేదికపై చర్చించనుంది కేబినెట్. అదేరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది.సభలో కులగణన నివేదికపై స్వల్పకాలిక చర్చ నిర్వహిస్తారు. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి కులగణణ నివేదిక అందింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి సర్కార్ యోచిస్తుంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపే అవకాశం ఉంది.కులగణన సర్వేలో 55.85 శాతంగా బీసీలు ఉన్నాట్లు తేల్చారు. కొత్త లెక్కల ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీసీలకు 40 శాతం కోటా పెంచుతామని ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మొత్తం 50 రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షా 3,889 మంది అధికారులు పాల్గొన్నారు. 96.9శాతం కుటుంబాలను సర్వే చేశారు అధికారులు. సర్వేలో 3 కోట్ల



54 లక్షల మంది తమ వివారాలను వెల్లడించారు. 3.1శాతం సర్వేలో పాల్గొనలేదని కమిషన్ రిపోర్టులో పేర్కొంది. ఫిబ్రవరి 5న మధ్యాహ్నం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం కానుంది. సభలో కులగణన నివేదిక ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది.మార్చి 5 నుంచి ఇంటర్, మార్చి 17 నుంచి పదోపరీక్షల షెడ్యూల్ ఉంది. పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తే పరీక్షల నిర్వహణకు ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా? అనే కోణంలో ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే స్థానిక ఎన్నికలతో ఇంటర్?పరీక్షలకు పెద్దగా ఇబ్బంది ఉండదని, పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నందున ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు పెడితే సమస్య లేదని అధికారులు సీఎంకు రేవంత్‌కు సూచించినట్లు సమాచారం.

## ఆసుపత్రిలో చేరిన బాలీవుడ్ సింగర్



భారతదేశంలోని సినీపరిశ్రమలోని ప్రసిద్ధ గాయకులలో సోనూ నిగమ్ ఒకరు. హిందీలో ఇప్పటివరకు ఎన్నో అద్భుతమైన పాటలతో సంగీత ప్రియులను ఆకట్టుకున్నాడు. ఒకప్పుడు ఇండస్ట్రీలో టాప్ సింగర్. ఇటీవలే సింగర్ అర్జిత్ సింగ్ కు పద్మ శ్రీ అవార్డ్ రావడంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో విమర్శలకు గురయ్యాడు. ఇదిలా ఉంటే.. తాజాగా సోనూ నిగమ్ ఆసుపత్రిలో చేరారు. ఆదివారం జరిగిన లైవ్ పెర్ఫార్మెన్స్ సమయంలో అతడు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడ్డారు. వెన్నునొప్పి తీవ్రంగా బాధించినప్పటికీ అతడు తన ప్రదర్శనను కొనసాగించాడు. నొప్పి మరింత తీవ్రం కావడంతో సంగీత కచేరి అనంతరం ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన తన ఆరోగ్యం గురించి చెబుతూ ఓ వీడియోను షేర్ చేశారు.సోనూ నిగమ్ ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ పాటలను అందించారు. అంతేకాదు.. అతడికి సొంతంగా బ్యాండ్ సైతం కలిగి ఉంది. కొంతకాలంగా అతడు ఇండస్ట్రీలో అంతగా యాక్టివ్ గా లేడు. ఆసుపత్రి బెడ్ పై నుంచి వీడియో షేర్ చేస్తూ అసలు విషయాన్ని చెప్పాడు సోనూ నిగమ్. "నా జీవితంలో కష్టతరమైన రోజు. నేను పాటలు పాడుతూ వేదిక చుట్టూ తిరుగుతున్నాను. అప్పుడు నొప్పి వచ్చింది. కానీ ఎలాగోలా మేనేజ్ చేశారు. వెన్నులో చాలా నొప్పిగా ఉంది. నా వీపులో ఎవరో ఇంజక్షన్ సూది వేసినట్లు అనిపించింది. కొంచెం కదిలినా నొప్పి తగ్గేది " అంటూ వీడియోలో చెప్పుకొచ్చారు.

## మహా కుంభమేళాలో 144 ఏళ్ల సన్యాసి సమాధి

**ఉత్తరప్రదేశ్** ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళకు సంబంధించిన అనేక వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొన్ని వీడియోలలో కుంభమేళ వైభవాన్ని చూడొచ్చు. కొన్ని వీడియోలు మహాకుంభ మేళకు వస్తున్న, వచ్చిన వ్యక్తులకు సంబంధించిన విశేషాలు కనిపిస్తున్నాయి. ఈ మహా కుంభమేళలో పాల్గొనేందుకు అన్ని అఖారాలకు చెందిన సాధువులు, సన్యాసులు కూడా వచ్చారు. ఇదిలా ఉంటే కుంభమేళలో 144 ఏళ్ల సాధువు మరణించాడని పేర్కొంటూ ఒక వీడియో షేర్ చేయబడింది. ప్రస్తుతం ఈ వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది.డియోలో ఓ సన్యాసి బ్రహ్మలీనంగా మారడం కనిపిస్తోంది. అతని మృతదేహానికి తుది ప్రక్రియలు జరుగుతున్నాయి. వెనుక ఒక పోస్టర్ కనిపిస్తుంది. అందులో జునా అఖారా అని వ్రాయబడింది. వీడియోను షేర్ చేస్తూ.. సాధువు వయస్సు 144 సంవత్సరాలు అని, అతను మహాకుంభమేళాలో తుది శ్వాస విడిచాడని పేర్కొన్నారు. ఇలాంటి మహా కుంభమేళ 144 సంవత్సరాల తర్వాత వస్తుందని, 144 సంవత్సరాల తర్వాత గురూజీ తన జీవితాన్ని త్యాగం చేశాడని అంటున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.



# నిర్మల్‌లో నకిలీ 500 రూపాయల నోట్లు

## చలామణి చేస్తున్న ఇద్దరు అరెస్ట్

### - వారి వద్ద నుంచి 83 నకిలీ నోట్లు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం

### - మహారాష్ట్రలోని పర్బాని నుంచి నకిలీ నోట్లను తెచ్చినట్లు విచారణలో వెల్లడి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 02 :** నిర్మల్ పట్టణంలో నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్టాండ్, మంజులాపూర్ ఆటో అడ్డా వద్ద డోంగ్రేవంశి (54), సోంకేడే సురేష్ (34) అనే ఇద్దరు నకిలీ 500 రూపాయల నోట్లు వినిమయం చేస్తున్నట్లు గుర్తించారు.ఘటన వివరాల్లోకి వెళితే, కూరగాయలు అమ్మే వ్యక్తి డోంగ్రేవంశి వద్ద షేక్ ఖదీర్ అనే వ్యక్తి 140 రూపాయల కూరగాయలు కొని 500 రూపాయల నకిలీ నోటు ఇచ్చాడు. నోటు నకిలీగా అనుమానించిన విక్రేత, వేరేది ఇవ్వాలని కోరగా అతనితో గొడవకు దిగాడు. అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ అశోక్ అక్కడికి చేరుకొని, నోటును పరిశీలించగా అది నకిలీ అని తేలింది. వెంటనే షేక్ ఖదీర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతని సహచరుడు సోంకేడే సురేష్ బస్టాండ్ వద్ద ఉన్నట్లు తెలిపారు.సోంకేడే సురేష్ వద్ద నుంచి 43 నకిలీ నోట్లు, మరో మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో మహారాష్ట్ర, పర్బాని తాలూకా పోకర్ని గ్రామానికి చెందిన సందీప్ అనే వ్యక్తి వద్ద నుంచి నకిలీ నోట్లు తెచ్చుకున్నట్లు వెల్లడించారు.నిందితులిద్దరిపై నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు





# చల్లంగ చూడు.. పోచమ్మ తల్లి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 02:** భైంసా పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ మహాలక్ష్మి పోచమ్మ ఆలయంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించబడింది. వేకువజామునుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి కృప కోసం ప్రార్థనలు చేశారు.అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో భక్తులు శాంతియుతంగా ఆలయంలో ప్రవేశించి పూజలు నిర్వహించే అవకాశం పొందారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక



ఏర్పాట్లు చేసింది.

## లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు )ఫిబ్రవరి 02 :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు నివాసంలో ఆదిలాబాద్, బేల, తాంసి మండలాల లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సాయంత్రం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మన్మధ స్వామి అనుభవ మండపం ట్రస్ట్ చైర్మన్ ఆనంద్ రావు, ట్రస్ట్ సభ్యులు లాందాడే నాగనాథ్, అప్ప లింగాయత్ లింగ బలిజ జంగమ సమాజ పెద్దలు, అన్నదానం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.సభ్యుల ఏకాభిప్రాయం మేరకు ఆదిలాబాద్ మండల లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడిగా శంకర్ దేశముఖ, బేలా మండల అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఆనంద్ రావు మాట్లాడుతూ, లింగాయత్ లింగ బలిజ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, నూతనంగా నిర్మిస్తున్న మహాత్మా బసవేశ్వర్ మన్మధ స్వామి ఆలయ నిర్మాణానికి నిధులు సేకరించాలని కోరారు. గుడిహత్నూర్ మండలంలోని కోలారి గ్రామంలో జరుగుతున్న



ఆలయ నిర్మాణానికి లింగాయత్ లింగ బలిజ జంగమ సమాజ పెద్దలు, బాంధవులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఫిబ్రవరి 16న కోలారి గ్రామంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన లింగాయత్ లింగ బలిజ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ సభ్యులు నాగనాథ్ అప్ప, లాందాడే తెలిపారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్, నిర్మల్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన లింగాయత్ లింగ బలిజ సమాజ పెద్దలు పాల్గొననున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు) ఫిబ్రవరి 02 :** సారంగాపూర్ మండలంలోని కంకట గ్రామానికి చెందిన బురారీ ముకేశ్ (23) రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం ఆళ్లగడ్డ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముకేశ్ తమిళనాడులోని తిరువన్నలై నుంచి హైదరాబాద్ వస్తుండగా, ప్రయాణిస్తున్న ట్రావెల్స్ బస్సును ఓ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో ముకేశ్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడు.ముకేశ్ ప్రముఖ ప్రైవేట్ ట్రావెల్స్ కంపెనీలో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. అతని మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద ఘటనపై దర్యాప్తు



ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# అడేళ్లి అమ్మవారి ఆలయంలో భక్తుల కిటకిట

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) 02:** సారంగాపూర్ : పల్లె, పట్టణం బోనం ఎత్తింది. గ్రామ దేవతల ఆలయాలకు భక్తజనం పోటెత్తింది. మాఘమాసం మొదటి ఆదివారం రోజున బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. సారంగపూర్ మండల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మహా అడెల్లి పోచమ్మ అమ్మవారి సన్నిధిలో బోనాల పండుగ ఘనంగా జరిపారు. మండల కేంద్రంలోని ప్రతి గ్రామాల ప్రజలు బోనాల పండుగను జరుపుకున్నారు. మహిళలు గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, దుర్గ మ్మ, మైసమ్మ తదితర గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. ఉదయం నుంచి భక్తులకు ఆలయాలకు



తరలివచ్చి, దర్శనం చేసుకున్నారు. ఒడిబియ్యం పోసి, దీపారాదన చేసిన మొక్క లు తీసుకున్నారు.

# అనాధ పిల్లలకు గంగాధర్ గాయక్వాడ్ ఆర్థిక సాయం

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 02:–** ముధోల్ మండలం అష్ట గ్రామంలోని అనాధలుగా మారిన చిన్నారుల ఘటన అందరిని కలిచి వేసింది. రాజకీయ నాయకులు, మానవతావాదులు, ప్రముఖులు, ఆ అనాధ పిల్లలకు తమ వంతు సాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. దిక్కు తోచని స్థితిలో ఉన్న నిమ్మ గంగాధర్, నిమ్మ పుష్పను కొత్తూర్ శంకర్ మానవత దృక్పథంతో అటవీ శాఖ సీనియర్ అసిస్టెంట్ గైక్వాడ్ గంగాధర్ దృష్టికి తీసుకెళ్లగా వారు ఆదివారం అష్ట గ్రామానికి వచ్చి గ్రామ ప్రజల సమక్షంలో ఆ పిల్లలకు రూ. 6000 నగదు అందజేయడం అదేవిధంగా కొత్త బట్టలు, వారితో కలిసి ఒక పూట భోజనం చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతినెల 2000 రూపాయలు పిల్లల ఖర్చుల నిమిత్తం ఇస్తానని గ్రామ ప్రజల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. 3 నెలలకు సరిపోయే డబ్బులను అందియడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు భవిష్యత్తులో అన్ని రకాలుగా ఆదుకుంటాను చదువులో పిల్లలు ఉన్నత చదువులు చదవడానికి కావలసిన అన్ని రకాల ఫీజులు పుస్తకాలు అందిస్తానని గ్రామ ప్రజల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ పెద్దలు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు



బలహీన వర్గాలకు ఆదుకునే గొప్ప గుణం కలిగిన గాయక్వాడ్ గంగాధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతినెల 2000 రూపాయలు ఇస్తున్నందుకుగాను అనాధగా మారిన పిల్లలకు ఈ డబ్బులు బాసటగా మారుతాయని అష్ట గ్రామ ప్రజల తరపున గంగాధర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, అశోక్, రాజేశ్వర్, దేవన్న, మోహన్ దిగంబర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సోషల్ మీడియా కన్వీనర్ నజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# వీడిసి నూతన కార్యవర్గం ఎన్నిక

**ముధోల్ (మన వెలుగు )ఫిబ్రవరి 02 :** ముధోల్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కార్యవర్గం పదవీ కాలం పూర్తి అవ్వడంతో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వరగంటి విఠల్, ఉపాధ్యక్షులుగా పల్లోళ్ల నాగేష్, కోశాధికారిగా జిందంవార్ వెంకటేష్ కార్యదర్శిగా తెలగాడం భూమన్న, సహా కార్యదర్శిగా ఆగాలం దశరథ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేష్, మాజీ అధ్యక్షుడు గుంజల నారాయణ, ఆనంద్, పటేల్, మేత్రి సాయినాథ్ సంఘం సభ్యులు



అన్నారు.

# వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అవార్డ్ అందుకున్న

## ఆయుబ్ అహ్మద్ సహారా యూత్ బృందం

**ముధోల్ (మన వెలుగు )ఫిబ్రవరి 02:** ముధోల్ నియోజకవర్గం లో ఏర్పాటుచేసిన హమారా సహారా యూత్ 2017 నుంచి ప్రత్యేకంగా తెలంగాణ మొత్తం మీద అత్యవసర సమయాల్లో రక్తదానం చేసుకుంటూ వస్తూ ఉండే బృందం పగలనకు రాత్రి అనుక ఎప్పుడు ఏ సమయంలో కూడా ఫోన్ వచ్చిన వెంటనే స్పందించే ఏకైక హమారా సహారా యూత్ బృందం తమ అమూల్యమైన రక్తదానం చేసి ఎన్నో ప్రాణాలను కాపాడిన బృందానికి ప్రత్యేకంగా పక్క రాష్ట్రం నాందేడ్ లో ఏర్పాటు చేసిన సభలో (అనాధ శవాలకు) %ళి%లావారిస్ మయ్యాత్%రి% మా కరోన సమయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు అవసరం ఉన్న వాళ్లకు అవసరలు తీరుస్తూ. బీదవాళ్లకు అనాధ వాళ్లకు సహాయం చేస్తూ. కుల మత భేదం లేకుండా అన్ని మతాల ప్రజలకు సహాయ సహకారాలు చేస్తూ వచ్చిన ఏకైక హమారా సహారా యూత్. అందు లో భాగంగానే నాందేడ్ లో ఏర్పాటుచేసిన ఖాదిమిన్ ఇ ఉమ్మత్ తరపున ఉత్తమ అవార్డ్ మెడల్ శాలవాతో సత్కరించారు. ఈ అవార్డు



సమావేశంలో సహారా స్టేట్ ప్రెసిడెంట్ ఆయుబ్ అహ్మద్, హమారా సహరా యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీర్ వాజిద్ అలీ. తాంజత్ కాషిఫ్ భైంసా టౌన్ ప్రెసిడెంట్, సయ్యద్ అమ్జద్ భైంసా మండల్ ప్రెసిడెంట్, హాఫీజ్ సయ్యద్ సబీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రంలో వసంత పంచమి వేడుకలు

**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 02 :**నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రంలో వసంత పంచమి వేడుకలు రెండవ రోజు ఘనంగా జరుగుతున్నాయి. వేద మంత్రోచ్చరణాల మధ్య ఆలయ వైదికలు వేకువ జామున శ్రీ మహాకాళి, మహాలక్ష్మి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్లకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, వేద పఠనం నిర్వహించారు. అనంతరం, ప్రత్యేక మండపంలో నిత్య మండపారాధన, స్థాపిత దేవతా మూలమంత్ర జపం హెూమం ను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు తమ చిన్నారుల చేత అక్షర శ్రీకార పూజలను చేయించుకుని హారతులు తీర్థ ప్రసాదాలు అందుకని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# బాసర అమ్మవారి ఆలయానికి వసంత శోభ

**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి02:-** దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం వసంత పంచమి శోభన సంతరించుకుంది. ఆలయంలో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అమ్మవారి ఆలయంతో పాటు వ్యాస మహర్షి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అమ్మవారి గర్భగుడికి వివిధ రకాల పూలతో అలంకరణ చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహిళ పురుష పోలీసులతో పాటు ప్రత్యేక కమాండర్ దళాలను ఇప్పటికే బాసర క్షేత్రానికి కేటాయించారు. పోలీసు నిఘా నీడలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానికి షర్మిల బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ముధోల్ సిఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ నేతృతంలో ఎటువంట అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయగా ఆలయ అధికారులు ఆరోగ్య- అగ్నిమాపక రెవెన్యూ- పంచాయతీరాజ్- నీటిపారుదల తదితర శాఖలకు సంబంధించిన అధికారులు గత మూడు రోజుల నుండి ముమ్మర పనులను చేస్తున్నారు. ఇప్పటికే పుణ్య నది బాసర గోదావరి తీరాన మొదటి ఘాట్ నుండి వంతెన వరకు ముళ్ళ పోదలను తొలగించి శుభ్రపరిచారు. అర్ధరాత్రి రెండు గంటలకు శ్రీ సరస్వతి అమ్మవారు, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు సుప్రభాత సేవతో గణపతి పుణ్యాహవాచనము పుష్పానిరాజనం పూజలు చేసి ప్రత్యేక అర్చన అలంకరణ చేపట్టిన అనంతరం మధ్య రాత్రి నుండి అక్షర శ్రీకర పూజలు చేపట్టారు. దీంతో భక్తులు భారీ సంఖ్యలో వసంత పంచమి ఉత్సవాలకు రావడంతో భారీగా భక్తులు క్యూ లైన్ లో నిలబడ్డారుఅర్ధరాత్రి నుండి టికెట్ల అందజేతవసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు స్వ రాష్ట్రం నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర- పంజాబ్- ఒరిస్సా కర్ణాటక- తమిళనాడు నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో కిక్కిరేసిపోయింది. రైలు బస్సు మార్గాన కాకుండా తమ తమ ప్రత్యేక వాహనాల్లో తరలి రానున్న నేపథ్యంలో నిజామాబాద్ మార్గాన వచ్చే వాహనాలు గోదావరి నది వద్ద పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయగా బైంసా మహారాష్ట్ర నుండి వచ్చే భక్తులకు పోలీస్ స్టేషన్ సమీపాన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు తమ చిన్నారులకు అక్షర శ్రీకర పూజలను చేపట్టటానికి దాదాపు ఆరు గంటల సమయం పడింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు మంచినీరు పాలు అందించారు. పరిపాలన లోపం వలన భక్తులకు అక్కడక్కడ ఇబ్బందులు దీనికోసం శనివారం అర్ధరాత్రి 12 గంటల నుండి వెయ్యి రూపాయలు 150 రూపాయల టికెట్లను కౌంటర్లను ఎక్కడికక్కడ ఏర్పాటు చేశారు. ఆదివారం రోజున అమ్మవారి ఆలయంలో ఎటువంటి అర్జిత సేవ పూజలు ఉంటాయి. 7 గంటల నుండి అక్షర శ్రీకర పూజలు పూజలు చిన్నారులకు పెట్టగా.భక్తులకు ఉచితంగా పండ్లు ఫలాలు పంపిణీ వసంత పంచమి శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తమ చిన్నారుల అక్షర అభ్యాసం కోసం బారికేడ్లలో నిలబడ్డ భక్తులకు పాలు బిస్కెట్లు రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ తరపున అందించగా కొందరు భక్తులు అరటి పండ్లు తో పాటు వివిధ రకాల పండ్లను నీరు బిస్కెట్లు ఉచితంగా అందించారు. ఇప్పటికే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.అమ్మవారికి పట్టు వస్త్రాల ప్రధానం చేయనున్నట్టు మంత్రుల సమాచారం.పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో సరస్వతి అమ్మవారి పుట్టినరోజు వసంత పంచమి శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలు సమర్పించడానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ తోపాటు గిరిజన మహిళ శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ మంత్రి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ధన సూరి అనసూయ సీతక్క తో పాటు పలువురు మంత్రులు స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్తో కలిసి ఆలయ చైర్మన్ శరత్ పాఠక్ పాల్గొనున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభమేళం మధ్య వేద పండితుల వేద మంత్రాల మధ్య అమ్మవారి గర్భగుడికి తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు జరిపి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.పోలీసుల భారీ గట్టి బందోబస్తుచదువుల తల్లి





శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో ఆదివారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసుల యంత్రాంగం ఇద్దరు ఏఎస్పీలు మరో ఇద్దరు నూతన ఏపీలో 15 మంది సీఐలు 30 మంది ఎస్ఐలు దాదాపు 300 పేజీలకు పోలీస్ కమాండర్లతో పాటు పోలీసు సిబ్బంది భారీగా లడ్డు కౌంటర్ భక్తుల దర్శన క్యూ లైన్ లో నిలబడి తమ విధులను గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎప్పటికప్పుడు భైంసా ఏఎస్పి అవినాష్ తో పాటు పోలీసు సిబ్బందులు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.అధికారుల కోసం విఐపి భక్తుల ఎదురుచూపులు

శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలక్షేత్రంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం నుండి కొందరు సచివాలయం మరికొందరు ఎమ్మెల్యే ఎంపీ ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు విఐపి దర్శనాల కోసం కార్యనిర్వహణ అధికారి కార్యాలయానికి రాగా ఇక్కడ బాసర అధికారులు మాత్రం కార్యాలయానికి తాళం వేసి కనబడకుండా పోవడంతో అధికారులపై విఐపి భక్తులు మండిపడ్డారు. అంతా మేము చూసుకుంటామని ఇక్కడ రాగానే ఎవరు కూడా కనబడటం లేదని మీడియా సభ్యులతో మాట్లాడడం జరిగింది. మొత్తానికి పరిపాలన లోపం కనబడింది.ప్రముఖుల దర్శనాలు

చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తమిళనాడు ఎలక్షన్ కమిషనర్ నిర్మల జ్యోతి, ప్రముఖ దర్శకులు దిల్ రాజ్, కృష్ణ భాస్కర్, ట్రాన్స్కో సీఈఓ సి నర్సింగ్ రావు, అన్నపూర్ణ, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషనర్ సురేష్ కుమార్, మైనంపల్లి హనుమంతరావు కుమారులు ఎమ్మెల్యే రేవంత్ మైనంపల్లి కుమార్ రెడ్డిని అక్షర శ్రీకర పూజలు చేయగా ప్రముఖులను దేవాదాయ శాఖ నుండి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి వీరికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేసి లడ్డు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఏడు గంటల వరకు అక్షరాభ్యాస క్యూ లైన్ లో భక్తులు నిలబడి ఉండగా గత కొన్ని సంవత్సరాలు నుండి పెద్ద మొత్తంలో భక్తులు తరలిరావడం తొలిసారి అని ముందే కార్యనిర్వాహక లోపం ఉండడంతో కొందరు ఆలయ అధికారులు ఇటీవలే బదిలీపై కొండగట్టు వేములవాడ యాదగిరిగుట్ట కు బదిలీపై వెళ్లగా వారిని డిప్యూటేషన్ పై తీసుకురావడంతో కొత్తగా ఉన్న వారు ఏమి చేయలేక చేతులెత్తాడంతో భక్తులకు కొంత మేరకు ఇబ్బందులు ఏర్పడింది. అంతేకాకుండా ప్రత్యేక దేశం తో పాటు 150 లక్షల దశలో భారీ సంఖ్యలో భక్తులు అక్షర శ్రీకర పూజలు చేపట్టారు. సామాన్యులు అమ్మవారికి దర్శనం చేసుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. దీనితో దాదాపు 80 వేల పైచిలుకు భక్తులు అమ్మవారిని దర్శించుకొనగా 10 లక్షల పైచిలుకు లడ్డు పులిహోర అతిథి గృహాలు నుండి ఆదాయం రావచ్చని అధికారులు పేర్కొన్నారు

# అమ్మవారికి ఆభరణాల సమర్పణ



**ముధోల్ (మనవెలుగు) ఫిబ్రవరి 02 :** మహాలక్ష్మి అమ్మవారికి బంగారు ముక్కుపుడక మరియు బోనాల కార్యక్రమం ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో చలి, ఉడుకు బోనాల పురస్కరించుకొని గ్రామాన్ని కాపాడే గ్రామదేవతలకు ఘనంగా నిర్వహించారు ముత్యాలమ్మ మహాలక్ష్మి దేవతలకు దీప దూప నైవేద్యాలతో పాటు బోనాలు సమర్పించారు మహాలక్ష్మి ముక్కుపుడక కార్యక్రమంలో భాగంగా ఉరడవ్వ మందిరం నుండి మహాలక్ష్మి ఆలయం వరకు మంగళ హారతులతో డప్పుల సన్నాయిలతో ఆడపడుచులు బయలుదేరి మహాలక్ష్మి అమ్మ ముత్యాలమ్మ బోనాల కార్యక్రమం మరియు మహాలక్ష్మి అమ్మవారికి ఆడపడుచులందరూ గుడి చందాల రూపంలో జమ చేసి అమ్మవారికి అర్ధ తులం సమర్పించారు ఈ కార్యక్రమంలో సాట్ల ప్రసాద్ గారు ఘనంగా పూజలు నిర్వహించారు రావుల శ్రీనివాస గారు మాట్లాడుతూ మన ఊరి గ్రామదేవతల పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంటూ ఆలయాల అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు మరియు గ్రామస్తులందరూ పాడి పశువులతో పాటు పంటలు అదే విధంగా అందరిని ఆయురారోగ్యాలతో ఉంచాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గంగమణి సాయిల్ మిద్దె పోశెట్టి గారు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్యక పరమేశ్వరి ఆలయంలో వసంత పంచమి

**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 02 :** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో వసంత పంచమి పురస్కరించుకొని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన -విశిష్ట పూజలు చేశారు. దర్బార్ వసంత ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు.



# తానూర్ పాఠశాలలో పాము కలకలం

**ముధోల్ (మన వెలుగు) పిబ్రవరి 02:** తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాల ఆవరణలో ఆదివారం పాము కలకలం రేపింది. ఈ ఘటనతో పాములను పట్టే యువకుడు సమాచారం అందుకున్నాడు. చాకచక్యంగా పామును పట్టుకున్న అతను, ఆ పామును ఊరు సరిహద్దు ప్రాంతంలోని అడవిలో వదిలాడు.ఆదివారం సెలవు రోజు కావడంతో పాఠశాలకి సంబంధించిన ఎటువంటి ముప్పు రాలేదు, స్థానికులు ఊపిరి పిలిచారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## - మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

**మెట్ పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి 02 :**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని విజయసాయి సెంట్రల్ హైస్కూల్ లో శనివారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, కనిపెంచిన తల్లిదండ్రులకు, తమకు పాఠాలు బోధించిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అలాగే విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఎంతో మంది తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. విద్యార్థి దశలో సెల్ ఫోన్ వల్ల ఎంతో మంది చెడుదారుల వైపు మళుృతున్నారని,దీనికి సంబందించిన విషయాలపై తమకు ఎన్నో పిర్యాదులు వస్తున్నాయని వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాక్షించారు.విద్యార్థులు చదుకున్న పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు స్పెషల్ గెస్ట్ గా పిలిచె స్థాయిలో ఉండే ఉన్నత స్థాయి లో విద్యార్థులు ఉండాలని సూచించారు.అవార్డు ఎంపిక పట్ల సత్కారం....మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇండియన్ పోలీస్ మేడల్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు,విద్యార్థులు ఘనంగా సత్కరించారు.విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, జగిత్యాల జిల్లా నుంచి సీఐ నిరంజన్ రెడ్డి అవార్డు కు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.





# ఆలయాన్ని సందర్శించిన అడిషనల్ ఎస్పీ

**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి 02 :** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భక్తుల రద్దీ పెరిగింది.వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన నేడు జనసంద్రంగా మారింది ఆలయంలో ఏర్పాట్లు వసతులపై బాసర ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పి ఉపేందర్ రెడ్డి , నిర్మల్, భైన్సా ఏ ఎస్పి లు రాజేష్ మీనా, అవినాష్ కుమార్ ముధోల్ సీ ఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ లతో కలసి సమీక్షించిన జిల్లా ఎస్పీ జానకి ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారి జన్మదినం వసంత పంచమి సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న కారణంగా పోలీస్ శాఖ శాంతి భద్రతలపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పరీక్షించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల 367 మంది పోలీసు సిబ్బందితో అప్రమత్తంగా ఉన్నారు.

